# జల్సారాయుడు

గరిమెళ్ళ శ్రీనివాస్

**కాఫీహోటల్లో** కూర్చున్నాను. టిఫిను ఆర్డరు చేశాను. ఇంకా రాలేదు.

అప్పు డొచ్చాడు హోటల్లోకి ఆ పొట్టివాడు.

వాడిని చూ స్తే నా కెందుకో మంట. కుంటితనానికి సాయం పొజొకటి రౌడీలాగ. గళ్ళ లుంగీ, చారల బనీను, నడుముకి బెత్తెడు వెడల్పు బెల్టు, మెళ్ళో స్కార్ఫులా రుమాలు, చేతికి తావేజు, కాళ్ళకి బూట్లు, హిప్పీ స్టైలు సెడులాక్సు, కోఱ మీసాలు. ఆ కోఱ చాలు అంతరెత వాళ్ళు అదిరి పోవడానికి. నోట్లో బీడీ కాల్తోంది. ఆ బీడీయైనా కొన్నాడో, ఎవరి దగ్గరైనా జబర్ద స్తిగా తీసుకున్నాడో! ఇలాంటి వెధవలు నంఘానికి చీడ పురుగులు!

"ఏయ్! ఎవ రక్కడ?" అది వాడి అరుపు.

"ఏం కావాలి?" నిర్లక్ష్యంగా సర్వరు పలుకు.

"ఏం ఏం టున్నాయి?" వినుగ్గా ప్రశ్న.


"ఇడ్లీ, వడ, ప్లెయిన్దోశ, మసాల్దోశ, పెసరట్, ఊతప్పం, చపాతీ..." హౌరా—మెద్రా ్స కోరమాండల్ ఎక్స్ ప్రె ్స వెళ్ళిపోతోంది.

"మూ డు మసాలాదోశ."

వాడి బ్రతుకు లాగే వాడి తిండీ అసాధారణంగానే ఉంది. అసలు డబ్బు లిచ్చే రకమేనా!?!

పెసరట్టు,ఉప్మా తెచ్చి నా ముందు పెట్టాడు సర్వరు. మళ్ళీ వస్తానన్నట్టుగా వెనక్కి తిరిగాడు.

"మంచినీళ్ళు." గర్జనతో రేకుల ఎలా ్సలో రీసౌండొచ్చింది.



వాడి తిండి వాలకం చూస్తూ ఉంటే ఎక్కడో ఏదో కొట్టే "సి పోలీసులు వెంట తరుము కొస్తూ ఉంటే తప్పించుకు పోతున్న వాడిలా గున్నాడు.

పోలీసులకి ఫోన్జే స్తే!

నా టిఫిను పూర్తి చే "సి చెయ్యి కడుక్కుంటూ కౌంటరు వైపు చూశాను. అక్కడ కౌంటరు చుట్టూ జనం మూ గి ఉన్నారు.

ఇలాంటి వాళ్ళని హెూటళ్ళలోకి ఎందుకు రానిస్తున్నారో అర్థం కాదు!

వాడి ఆకారం, ప్రవర్తన...ఇలాంటి వెధవలు లక్షణంగా జైల్లో ఉండడం మంచిది!

"ఇంకా ఏం కావాలి, సార్?"

సర్వరు నన్ను మర్యాదగానే అడిగాడు, సొట్టవాడికి మరో రెండు మసాలా దోశలు పెట్టి.

"కాఫీ."

మళ్ళీ వాడివైపు చూశాను. ఆదరా బాదరాగా తింటున్నాడు. మధ్యలో మొహం మీద పడ్డ జుట్టుని పక్కకి పక్కకి తీసుకున్నాడు. అప్పుడు చూశాను వాడి నుదుటి మీద కత్తిగాట్లు. నా అనుమానం దృఢమైపోయింది. వీ డుట్టి దొంగే కాదు...వచ్చి ఖూనీకోరుకూడా! ఎవర్నో పొడిచి చంపబోయుంటాడు, అవతలివాడు తిరగబడి ఉంటాడు. అప్పుడు తగిలుంటుం దా దెబ్బ!

"కాఫీ చల్లారి పోతోంది, సార్!"

ఎప్పట్నుండి నిలబడ్డాడో కాని, నా పక్కన నిలబడి సర్వరు నన్ను హెచ్చరించాడు.

ఈ లోకంలో కొచ్చి పడ్డాను. గబ గబా కాఫీ తాగేశాను.

"ఏయ్! రెండు చపాతీ చెప్పు." సొట్టవాడి ఆర్డరు.

"రెండు చ్చప్పాత్తీ!!" సర్వరు పెట్టిన కేకకి ఝడుసుకున్నాను.

బిల్లు రా "సిచ్చి సర్వరు లోపలి కెళ్ళాడు. బిల్లు చూసుకున్నాను. రెండు రూపాయల డెబ్బయి పైసలయింది. జేబు తడుముకున్నాను. ఒక నోటు కొంత చిల్లర చేతికి తగిలింది. ఫరవాలేదని నిబ్బర పడ్డాను.

మళ్ళీ వాడి వైపు చూశాను.

మంచినీళ్ళు తాగుతున్నాడు.

"ఏయ్ క్లీనర్! టేబిల్ క్లీన్ చెయ్!" గ్లాసు టేబులు మీద పెట్టి గట్టిగా అరిచాడు. వాడి అథార్టీ చూస్తూ ఉంటే నాకు ఒళ్ళు మండు కొచ్చింది. వాడి సొట్ట బతుక్కి క్లీనర్ని గదమాయిస్తున్నాడు. ఇడియట్. పగలు చూ స్తే రాత్రి కల్లో కొచ్చేలాగున్నాడు.

బెల్టు సందులోంచి బీడీ తీ "సి వెలిగించాడు వాడు, పక్కవాడి దగ్గర అగ్గిపెట్టె తీసుకుని.

వాడ్ని చూశాక నాకూ జ్ఞాపకం వచ్చింది. గోల్డ్ ఫ్లాక్ పెట్టెలోంచి చార్మినార్ "సిగరెట్ తీ "సి మొన్న జగన్నాధస్వామి కోవెల దగ్గర హరికథ వింటున్నప్పుడు ఒక పెద్దమనిషి నా దగ్గిర "మర్చిపోయి" వెళ్ళిపోయిన "సిగర్ లైటర్ తీ "సి వెలిగించాను. గుండె నిండా పొగ లాగి వదిలాను.

పొగ పూర్తిగా పోయేసరికి వాడూ చపాతీలు తింటూ కనిపించాడు.

హెూటల్ని, దేశాన్ని తినేయగల వెధవ వీడు!

నా పక్కన కూర్చున్నతని దగ్గర పేపరు తీసుకుని చదవడం ప్రారంభించాను.

"హైదరాబాదు నగర శివార్లలో ఒక ఇంటిపై బందిపోటు దొంగలదాడి. పోలీసు లొచ్చేసరికి తప్పించుకు పోయిన వైనం." ఆ దొంగల ముఠా నాయకుడు వీడే అయ్యుంటాడు.

ఇంతలో ఏదో గొడవ వినిపి స్తే పేపరు మడిచి అటు వైపు చూశాను.

సొట్టవాడు సర్వరుతో గొడవ పడుతున్నాడు. టీ తెమ్మంటే కాఫీ తెచ్చాడట. వాడి ఫోర్సు చూస్తూ ఉంటే పాపం ఆ సర్వర్ని అక్కడే చంపి పారేస్తాడేమో ననిపించింది. ఇంతలో ప్రొప్రయిటరు వచ్చి సర్ది చెప్పి సర్వర్ని నాలుగు చీవాట్లే "సి లోపలికి పంపించాడు.

ఆ వెధవ గర్వంగా నవ్వుతున్నాడు.

సర్వరు సణుక్కుంటూ నా పక్కనుండే వెళ్ళిపోయాడు.

"ఒరేయి! ఆడితో గొడవ పడకురా. ఆ డసలే మంచోడు కాడు." ఇంకో సర్వరు నా పక్కనుండి వెళ్ళిన సర్వరుతో చెబుతున్నాడు.

టీ తెమ్మంటే కాఫీ తేవడం తప్పే అయినా, మృదువుగా చెప్పే సంస్కారం వాడి కెక్కడ్నుంచొస్తుంది!

"సిగరెట్టు పూర్తి చే "సి నెమ్మదిగా కౌంటర్ దగ్గరికి నడిచాను. జేబులో డబ్బులు తీ "సి పైన పెట్టాను. రూపాయి డెబ్బయి పైసలే ఉంది. గబగబా పాంటు జేబులు తడుముకున్నాను. "అరరే! పర్సు జేబులో పెటుకు రావడం మర్చిపోయానే." నాలో నేనే గొణుక్కున్నాను ప్రొప్రయిటరుకి వినబడేలా.

"ఫరవాలేదు, సార్, ఈ సారొచ్చినప్పుడు ఇద్దురు గాన్లెండి!"

ప్రొప్రయిటర్ భరోసాతో నాకు ధైర్య మొచ్చే "సింది.

ఆ రూపాయి మరి నే నివ్వ నక్కరలేదు.

బయటికొచ్చాను. బయట సన్నగా వర్షం కురుస్తోంది.

చినుకుల్లో తడవడ మెందుకని ఒక వారగా నిలబడ్డాను.

కౌంటరు దగ్గర సొట్టవాడు ప్రొప్రయిటరుతో గొడవ పడుతున్నాడు చిల్లర కోసం.

చిల్లర మనుషులకి సభ్యత, సంస్కారం ఎక్కడనుంచొస్తాయి!

వర్షం కొంచెం తగ్గేసరికి నడక సాగించాను.

వంద గజాలు నడిచానో, లేదో వెనుక నుండి- "ఏమండోయ్" అనే కేక వినబడడంతో వెనక్కి తిరిగి చూశాను.

సొట్టవాడు నా వైపు పరుగులాంటి నడకతో వస్తున్నాడు.

నాకు గుండెలు బితుకు బితుకుమన్నాయి. కొంప దీ "సి నాతో దెబ్బ లాటడానికి రావట్లేదు కదా! ఇలాంటి వెధవలతో మాట్లాడడం నలుగురూ చూ స్తే సొ సైటీలో నా మర్యాద పోదూ!

"ఏం" అన్నట్లుగా కనుబొమ్మలు పైకెత్తి అనవ్యాంగా వాడి వైపు చూశాను.

"ఈ ఉంగరం మీ దేనా?" నా చేతికొక ఉంగరం అందించి అడిగాడు వాడు.

చటుక్కున నా ఉంగరం వేలు చూసుకున్నాను. దానికి ఉంగరం లేదు.

"మీరు కూర్చున్న కుర్చీ దగ్గర పడి ఉంది. మీదే అయ్యుంటుం దని తీసుకొస్తూ ఉంటే మధ్యలో ఆ ప్రొప్రయిటరు గాడితో గొడవ."

ఉంగరం చూసుకున్నాను. అది నాదే! దాని మీద నా పేరు కూడా ఉంది. ఇందాకా చెయ్యి కడుక్కుని తుడుచుకుంటున్నప్పుడు జారిపోయుంటుంది. ఆ ఉంగరం మా అత్తవారిచ్చింది. దాని ఖరీదు వెయ్యి రూపాయలకి పైగానే ఉంటుంది.

కృతజ్ఞలు చెబుదామని తలెత్తి చూ సేసరికి అప్పటికే సొట్టవాడు చాలా దూరం వెళ్ళిపోయాడు.

నా కెందుకో 'పురుష లందు పుణ్య పురుషలు వేరయా' అనే వేమన పద్యం గుర్తుకు వచ్చింది.

మరి నేనో!!! *

